13.09_Thur-Tharanam 1-8.qxd 9/12/2024 7:45 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం** సెప్టెంబర్ 13, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – వర్ష ఋతువుభాద్రపద మాసం – శుక్ల పక్షంతిథి:దశమి సా5.30 వరకువారం:శుక్రవారం(భృగువాసరే)
నక్షత్రం:పూర్వాషాఢ దుర్ముహూర్తము:ఉ8.16 – 9.05
మరల మ12.20 – 1.09
అమృతకాలం:మ1.13 – 2.49
రాహుకాలం:ఉ10.30 – 12.00
యమగండ/కేతుకాలం:మ3.00 – 4.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 14 వైఎస్ఆర్/కడప శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 14 YSR/KADAPA Friday 13 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకోని ఉంటారో

### ఇందౌర్ ఘటనపై రాహుల్ ఆగ్రహం



దిల్లీ: సెప్టెంబర్ 12 (తరణం బ్యూరో)స్నేహితురాళ్లతో కలిసి బయటకు వెళ్లిన ట్రైనీ ఆర్మీ అధికారులపై కొంతమంది దుండగులు దాడి చేయడమే కాకుండా.. వారి స్నేహితురాలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ వేదికగా స్పందించారు."ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. భాజపా పాలిత రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరువయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాల పట్ల భాజపా ప్రభుత్వం ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి దుస్సాహసాలకు ఒడిగడుతున్నారు. ఇలాంటి నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారుతాయి. జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారో..?" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు."మధ్యప్రదేశ్‌లో గ్యాంగ్‌రేప్, ఉత్తర్‌ప్రదేశ్‌లో వివస్త్రగా ఉన్న మహిళ మృతదేహాన్ని గుర్తించడం వంటి ఘటనలతో హృదయం ద్రవించిపోతోంది. ప్రతిరోజు 86 మంది మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇంటాబయట, రోడ్డుమీద, ఆఫీస్‌లో ఎక్కడా మహిళలకు భద్రత లేదు. ఈ పరిస్థితుల వల్ల దేశ జనాభాలో సగమైన స్త్రీల మనోధైర్యం దెబ్బతింటోంది. మహిళల రక్షణపై ప్రధానమంత్రి పెద్ద మాటలు చెప్తుంటారు. వారి రక్షణ కోసం ప్రభుత్వాలు తీసుకునే కట్టుదిట్టమైన చర్యల కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ఆ ఎదురుచూపులకు ఎండ్ కార్డ్ ఎప్పుడు పడుతోందో..?" అని ప్రియాంకాగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.

# దేశాలతో ఐకమత్యంగా ముందుకుసాగడమే భారత్ లక్ష్యం: రాజ్‌నాథ్ సింగ్



జైపూర్: సెప్టెంబర్ 12. (తరణం బ్యూరో) రాజస్థాన్‌లోని జోధ్‌పుర్‌లో జరుగుతున్న భారత వాయుసేన విన్యాసాలను కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వీక్షించారు. అనంతరం వివిధ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలపై ఆయన మాట్లాడారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలోఉంచుకొని అన్ని దేశాలు తమ భాగస్వామ్యాన్ని, సహకారాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం అనేక దేశాలు యుద్ధాల్లో మునిగితేలుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ తరుణంలో వాటన్నింటితో ఐకమత్యంగా ముందుకుసాగడమే భారత్ ముందున్న లక్ష్యమని ఆయన వివరించారు. తేలికపాటి యుద్ధ విమానాలు, సెన్సార్లు, రాడర్ల తయారీ రంగాల్లో భారత్ ఎక్కువ స్వావలంబనను సాధిస్తోందన్నారు. ఇక, గతంలో ఇతర దేశాల నుంచి ఆయుధాలు, పరికరాల పరంగా దిగుమతి చేసుకొనే దేశంగా మాత్రమే భారత్ కనిపించేదన్నారు. ప్రస్తుతం భారత్ దాదాపు 90 దేశాలకు పైగా ఆయుధాలు, పరికరాలను ఎగుమతి చేస్తోందని తెలిపారు. ఇక, ఈ తారంగ్ శక్తి విన్యాసాల్లో అమెరికా, ఆస్ట్రేలియా, గ్రీస్ విమానాలు సైతం పాల్గొంటున్నాయి. ఈ విన్యాసాలు ఆగస్టు 30న ప్రారంభం కాగా ఈనెల 14 వరకు కొనసాగుతాయి

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే ఛాన్స్

### పెట్రోలియం శాఖ కార్యదర్శి సంకేతాలు



దిల్లీ: సెప్టెంబర్ 12. (తరణం బ్యూరో)అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోయాయి. కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకు పైగా ఉండగా..ప్రస్తుతం క్రూడాయిల్ ధర 70–72 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే భారత పౌరులకు త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరల భారం నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అంతర్జాతీయంగా ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు.అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మూడేళ్ల కనిష్ఠానికి చేరింది. 2021 డిసెంబర్ తర్వాత బ్యారెల్ చమురు ధర మంగళవారం 70 డాలర్ల దిగువకు చేరింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మందగమనం కొనసాగుతుండడమే దీనికి కారణం. క్రూడ్ ధరలు తగ్గిన వేళ చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్ దేశాలు భావిస్తుండగా.. ఉత్పత్తిని పెంచాలని భారత్ కోరుతోంది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్‌ను వీలైనంత ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు చమురు కంపెనీలు చూస్తున్నాయని పెట్రోలియం శాఖ కార్యదర్శి పేర్కొన్నారు.దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున ప్రభుత్వం తగ్గించింది. జమ్ము–కశ్మీర్, హరియాణ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల ఎన్నికలు కూడా ఉండడంతో మరోసారి పెట్రో ధరల కోతకు అవకాశం ఉందన్నది మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దేశంలో 90 శాతం పెట్రోల్ పంపులు ప్రభుత్వ అధీనంలోనే ఉండడంతో ప్రైవేటు రంగ కంపెనీలూ ఆ మేర వాటి ధరలను తగ్గించాల్సి ఉంటుంది.

# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం



విజయవాడ: సెప్టెంబర్ 12 (తరణం బ్యూరో)నగరంలోని ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు వారికి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు కేంద్రబృందానికి అందజేశారు.ఈ నెల 1న రికార్డు స్థాయిలో 11.43లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని తెలిపారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పరిస్థితి, ముంపునకు సంబంధించిన వివరాలను కేంద్ర బృందం దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

# మద్యం కుంభకోణం కేసు.. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై సుప్రీం తీర్పు



దిల్లీ: సెప్టెంబర్ 12. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఇంకా ఊరట లభించలేదు. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే.దీనిపై శుక్రవారం తీర్పు వెలువరించనుంది. ఈమేరకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో తీర్పు తేదీని వెల్లడించారు.మద్యం విధానానికి జసంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఇటీవల దీనిపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈసందర్భంగా ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదిస్తూ.. సీబీఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. "మద్యం విధానంపై కేసు నమోదు చేసిన తర్వాత రెండేళ్ల వరకు సీఎంను అరెస్టు చేయలేదు. ఎప్పుడైతే ఈడీ కేసులో బెయిల్ వచ్చిందో.. వెంటనే సీబీఐ 'ఇన్సూరెన్స్' అరెస్టుకు పాల్పడింది. అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదు" అని కోర్టుకు వివరించారు. మరోవైపు, కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సీబీఐ వ్యతిరేకించింది. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.మద్యం విధానానికి ) సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ మంజూరైంది. అయితే, సీబీఐ కేసులోనూ కేజ్రీవాల్ జవీ అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉన్నారు.

# గాజాలో ఇజ్రాయెల్ దాడి.. ఐరాస సిబ్బంది మృతి



ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 12. (తరణం బ్యూరో) ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం అటు గాజా ప్రజలు, ఇటు వారి సహాయార్థం సేవలందిస్తోన్న సిబ్బంది ప్రాణాలమీదకు తెస్తోంది.బెంజమిన్ నెతన్యాహు సేనలు పాఠశాల, కొన్ని ఇళ్లపై జరిపిన వైమానిక దాడిలో 34 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆసుపత్రి తెలిపింది. వారిలో తమ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితివెల్లడించింది. ఈమేరకు యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ (సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "గాజాలో జరుగుతున్నది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అంతర్జాతీయ మానవతాచట్టం ఉల్లంఘనలను వెంటనే ఆపాలి. యూఎన్ పాలస్తీనియన్ రిఫ్యూజీ ఏజెన్సీ)కి చెందిన ఆరుగురు సభ్యులు ప్రాణాలు కోల్పోయారు" అని ఆందోళన వ్యక్తంచేశారు.దీనిపై యూఎన్ఆర్‌డబ్ల్యూఏ విడిగా పోస్టు పెట్టింది. "నుసీరత్‌లోని పలు ప్రాంతాలు, ఒక పాఠశాలపై జరిగిన వైమానిక దాడుల్లో ఆరుగురు మా సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ స్థాయిలో నష్టం జరగడం ఇదే తొలిసారి. వారంతా శరణార్థులకు సాయంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ పాఠశాలపై ఇప్పటికి ఐదుసార్లు దాడి జరిగింది. ఇక్కడ 12వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. గాజాలో ఎవరూ సురక్షితంగా లేరు. ఎవరినీ వదిలిపెట్టడం లేదు. పాఠశాలలు, పౌరులకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దాడులు జరగకూడదు. పాఠశాలలు, వాటి పక్కన ఉన్న ప్రాంతాలను ఘర్షణపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని కోరుతున్నాం" అని అభ్యర్థించింది.

# భారత్ యూపీఐ చెల్లింపుల వ్యవస్థ అదుర్స్

### జర్మనీ మంత్రి

ఇంటర్నెట్‌డెస్క్: సెప్టెంబర్ 12. (తరణం బ్యూరో) భారత్ వినియోగించే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్ వ్యవస్థను జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలీనా బేర్‌బాక్ పొగడ్తలతో ముంచెత్తారు.బెర్లిన్‌లో జరిగిన వార్షిక దౌత్యవేత్తల సదస్సులో ఆమె మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం తాను భారత్‌లో పనిచేసిన నాటి అనుభవాలను గుర్తు చేసుకొన్నారు. ఆమె జైశంకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ "మనం రెండేళ్ల క్రితం తొలిసారి దిల్లీలో భేటీ అయ్యాం. అప్పట్లో నేను అక్కడే ఉన్నాను. మీ దేశంలో మెట్రోలో ప్రయాణించాను. ఒక్కో కిలోమీటర్‌ను ఆధునీకరించే మీ వ్యూహాన్ని గమనించాను. అంతేకాదు.. అక్కడ ప్రజలు నిత్యావసరాల కొనుగోలుకు యూపీఐను వినియోగించడం నన్ను ఆకర్షించింది. అలా చేయడం జర్మనీలో అసంభవమని భావించాను. దీనిని జాగ్రత్తగా గమనించి.. మా దేశంలోని ఇతర విభాగాలతో పోలిస్తే విదేశాంగ శాఖలో డిజిటలైజేషన్ దిశగా కీలక మార్పులు తీసుకొచ్చాం. వీధి వ్యాపారులకు చెల్లింపుల్లోనే డిజిటలైజేషన్ సాధ్యమైనప్పుడు కూడా మా దౌత్య కార్యాలయాల్లో వీసా దరఖాస్తులను ఇంకా బాక్సుల్లో తీసుకెళ్లడం దురదృష్టకరమని భావించాను. సరే.. వీధుల్లో చెల్లింపులను నేను మార్చలేను.. కనీసం మా విదేశాంగ శాఖలోనైనా డిజిటలైజేషన్ చేయాలనుకొన్నాను" అని తెలిపారు. రష్యా–ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారానికి విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నాలీనాతో చర్చించారు. ప్రస్తుత యుద్ధానికి కేవలం దౌత్యం మాత్రమే పరిష్కారమని పేర్కొన్నారు. రష్యా లేకుండా ఎటువంటి శాంతి చర్చలు జరిపినా అది పూర్తిగా నిరర్థకమేనని భారత్ వైఖరిని ఆయన వెల్లడించారు. ఈ సమస్యకు యుద్ధ క్షేత్రంలో పరిష్కారం దొరుకుతుందని భారత్ భావించడం లేదని జైశంకర్ పేర్కొన్నారు. ఏదోఒక దశలో చర్చలు జరగాలన్నారు. ఈ చర్చల్లో ప్రధాన పక్షాలైన రష్యా, ఉక్రెయిన్ ఉండాలని తెలిపారు. వారికి ఏమైనా సలహాలు, సంప్రదింపులు అవసరమైతే సహకరించేందుకు భారత్ సిద్ధమని పేర్కొన్నారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ మాస్కో పర్యటన వేళ జైశంకర్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మరోవైపు విదేశాంగ మంత్రి జైశంకర్ తన బెర్లిన్ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన జర్మనీ సెక్యూరిటీ పాలసీ సలహాదారు జెన్స్ ప్లోట్నెర్‌తో భేటీ అయ్యారు.

## ఐదు రోజులలో కారు దొంగతనం కేసును చేదించిన పోలీసులు



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 12(తరణం విలేఖరి) : మండలంలోని లింగాలదిన్నె పల్లె గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున లెక్కల భాస్కర్ రెడ్డి కి చెందిన కారు దొంగలించబడింది. కారు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం కు పాల్పడిన వారిని పట్టుకున్నందుకు మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్, బి.మఠం యస్ఐ చంద్రశేఖర్ రంగంలోకి దిగి యర్రగుంట్ల మండలం వై.కోడూరు గ్రామం నందు దొంగలను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరు యర్రగుంట్ల మండలంకు చెందిన రామనాథరెడ్డి, హరికృష్ణారెడ్డి దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ బైక్ ను కూడా స్వాధీన పంచుకోవడం జరిగినది. ఈ కేసును తొందరగా చేదించినటువంటి సీఐ శివ శంకర్, యస్ఐ చంద్రశేఖర్, ఏయస్ఐ రాంభూపాల్ రెడ్డి, హెచ్.సి. రమణ, పి.సి.యస్. అమరేశ్వర్ రెడ్డి, మధు, రాఘవరెడ్డి, ఓబులయ్య ను ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అభినందించారు.

## పట్టణ గ్రామాలలో ఊరేగింపులు.. నిమజ్జనాలు





రాజంపేట.సెప్టెంబర్.12 (తరణం ప్రతినిధి)రాజంపేట ప్రాంతంలో పట్టణ, గ్రామాలలో వినాయక చవితి సందడి కొనసాగింది. పలు మండపాల్లో వినాయకునికి ప్రత్యేక పూజలు అన్నదానాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో వినాయకుడిని మేళ తాళాలతో, భారీగా భానసంచ పేలుస్తూ యువతీ యువకులు తనదైన శైలిలో నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తీసుకెళ్లారు. మహిళలు పురుషులు వృద్ధులు సైతం ఒకరు మీద ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలు నడుమ వినాయక విగ్రహాలను సమీపంలోని నదులు వద్దకు చెరువులు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలకు టిడిపి నేతలు బత్యాల చెంగల్ రాయుడు, సుగవాస బాలసుబ్రమణ్యం, చమర్తి జగన్ మోహన్ రాజు, బిజెపి నాయకులు సాయి లోకేష్, పోతుగుంట రమేష్ నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి. రమణ , ప్రముఖ న్యాయవాది, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు టి. లక్ష్మీనారాయణ స్థానిక కూటమి పార్టీల నాయకులు , వైసిపి నాయకులు, వినాయక మండపాలు ఏర్పాటు చేసిన మండపాల నిర్వహకులు కమిటీ సభ్యులు హాజరయ్యారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు రాజంపేట రూరల్ సిఐ బీవి.రమణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన సందడి నెలకొంది.

## వరద బాధితులకు 8 టన్నులు టమోటాలు వితరణ

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంస




మదనపల్లె సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) అన్నమయ్య జిల్లా, మదనపల్లి టమోటా మండి యజమానులు కొందరు గొప్ప మనసును చాటుకున్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుధవారం 8 టన్నుల టమోటాలను ప్రత్యేక వాహనం ద్వారా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన పంపడం జరిగింది. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య, టి.వి.ఎస్ బాబు, హెచ్ కేజీఎన్ ఖాజా, కేఎస్ఎం ఖాసీం మరికొంత మంది ఎమ్మెల్యే అభిమానులు 8 టన్నుల టమోటాలను బాధితుల సౌకర్యార్థం బుధవారం చేరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల దాటికి సంభవించిన వరదలు కారణంగా విజయవాడ, కృష్ణానది పరివాహ ప్రాంతాలు జలమయం కావడం దురదృష్ట కరమన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమం కావడం గొప్ప విషయమన్నారు.వారి స్ఫూర్తితో, ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో తమవంతు సహకారంగా 8 టన్నులు టమోటాలని అందించడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా వరద బాధితులకు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు.

## వరి పొలం సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు.

ఏవి నరసింహారెడ్డి.



కమలాపురం, సెప్టెంబర్ 13(తరణం విలేకరి) సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డిగురువారం కమలాపురం మండలంలోని గంగవరం గ్రామం లోవరి పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి వరిలో ఆకు ముడత మరియు కాండంతోలుచు పురుగు ను అక్కడక్కడా వరి పొలంలో ఆశించినట్లు గుర్తిచడం జరిగింది. దీని నివారణకు గాను వరి పైరు నాటి నెలరోజుల లోపల ఉంటే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి మొదల్లు తడిచేవిధంగా పిచికారీ చేసుకోవాలని తెలిపారు. వరి పైరు నాటి నెల రోజులు పైన ఉంటే ఫ్లూబెండమైడ్ 0.2 మిల్లి లీటర్లు/ లీటరుకు కి లేదా క్లోరంట్రానిలిప్రోల్ (కోరాజన్ ) 0.3 ఎమ్.ఎల్/ లీటరునీటికి కలిపి మొక్క మొదల్లు తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటకృష్ణ గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## ఖుషి ఖుషీగా వినాయక లడ్డు వేలం పాటలు



రాజంపేట.సెప్టెంబర్.12 (తరణం ప్రతినిధి)వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఊరూరా వెలసిన వినాయక చవితి మండపాల వద్ద ఖుషి ఖుషి గా లడ్డు వేలంపాట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేలంపాట కార్యక్రమంలో స్థానికులు పోటాపోటీగా పాల్గొని వేలంపాటలో స్వామివారి లడ్డూలను లక్షల రూపాయలు వెచ్చించి దక్కించుకున్నారు. ముఖ్యంగా రాజంపేట మండలం బోయినపల్లి ఎన్జీవో కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక చవితి మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో లక్ష్మీకాంత్ రెడ్డి, రమాదేవి దంపతులు లక్ష 116 వేలకు స్వామివారి లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా మదన గోపాలపురం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో మదన గోపాలపురం గ్రామానికి చెందిన గొడ్డేటి వెంకటసుబ్బయ్య, వెంకటలక్ష్మి దంపతులు లక్ష 67 వేల రూపాయలకు స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. రాజంపేట పట్టణం మన్నూరు ఎర్రబల్లి లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో తాళ్లపాక గ్రామానికి చెందిన శ్యామల బోయిన గంగయ్య అనే వ్యక్తి లక్ష 51 వేల రూపాయలకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని పాటలో పాడి కైవసం చేసుకున్నారు. వేలంపాటలో లడ్డు దక్కించుకున్న వారిని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు.

## కన్నులు పండుగ చౌడేశ్వరి సర్కిల్ వినాయకుడి నిమజ్జనం.

### పెద్దఎత్తున భక్తులకు అన్నప్రసాద వితరణ.





మదనపల్లె సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పట్టణంలోని నీరుగట్టు వారి పల్లి, చౌడేశ్వరి సర్కిల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జోత్సవ కార్యక్రమం బుధవారం రాత్రి కనుల పండుగలా జరిగింది. ముందుగా స్వామి వారి మండపం వద్ద బళ్లారి డ్రమ్స్, మేళతాళాల మధ్య యువత సందడి చేశారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేనేత నాయకులు పురుం సహదేవ, ఆటో యూనియన్ నాయకులు పెద్దఎత్తున భక్తులు, ప్రజలకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తొలి దేవుడైన వినాయకుని పూజిస్తే మన కష్టాలు తొలగుతాయని తెలిపారు. అనంతరం పురుం సహదేవ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ఆటో డ్రైవర్ల జీవితాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. ప్రతిరోజు ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషించు కుంటున్న డ్రైవర్లు సొంత నిధులతో విఘ్నేశ్వరుడుని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి దైవభక్తిని చాటుకోవడం శుభ సూచికమన్నారు. ఆటో యూనియన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## బెంగుళూరు రేవ్ పార్టీ కేసులో ఛార్జిషీట్

### దాఖలు చేసిన బెంగుళూరు పోలీసులు
### 1086 పేజీలతో ఛార్జిషీట్ దాఖలు..
### 88 మందిని నిందితులుగా పేర్కొన్న పోలీసులు.





కడప సెప్టెంబర్ 12 (తరణం క్రైమ్ రిపోర్ట్)సినీ నటి హేమా రేవ్ పార్టీలో పాల్గొని డ్రగ్స్ సేవించినట్లు పేర్కొన్న పోలీసులు.. పార్టీలో హేమా.. ఎం డి ఎం ఏ డ్రగ్స్ సేవించినట్లు ఆధారాలు.. మెడికల్ రిపోర్ట్స్ ను ఛార్జిషీట్‌కు జోడించిన పోలీసులు.. హేమాతో పాటు పార్టీకి వెళ్లిన 79 మందిని నిందితులుగా పేర్కొన్న పోలీసులు

## అక్రమ బియ్యం 600 బస్తాల బియ్యంను సెజ్ చేసిన అధికారులు




కడప సెప్టెంబర్ 12 (తరణం క్రైమ్ రిపోర్టర్) ప్రకాశం జిల్లా విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ ఏ ఎస్ పి .కుల శేఖర్ అక్రమంగా రేషన్ బియ్యంను సేకరించి తరలిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు విజిలెన్సు %ఽ% ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్, పాదిలి వారు సంయుక్తంగా కలసిసంతనూతలపడు , మండలం లోని నాగరాజా ట్రేడర్స్ అను పేరుగల రైస్ మిల్లు ను తనిఖీ చేయగా 600 బస్తాలు పి డి ఎస్ బియ్యం ను సదరు రైస్ మిల్లు యజమాని అయిన మోదుకూరి రాజేష్ గుప్తా అక్రమంగా నిల్వ వుంచి 3 వాహనాల ద్వార నల్ల బజారు కు తరలించుటకు సిద్దంగా వుండగా , అధికారులు సదరు 600 బస్తాల బియ్యంను సెజ్ చేసి తగు చర్యల నిమిత్తం రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న ఆరుగురిపై సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. అటులనే సెక్షన్ 6 ఎ కేసును జాయింట్ కలెక్టర్ సి ఎస్ ప్రకాశం జిల్లా వారి కోర్ట్ నందు నమోదు చేయటం జరిగింది. ఈ తనఖీ లలో, విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డి సి టి ఓరామారావు, ఎస్సై నాగేశ్వర రావు, తహసిల్దార్ పాల్ మరియు వారి సిబ్బంది మరియు సివిల్ సప్లైస్ ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణవంశి పాల్గొన్నారు.

## పీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు బండి జకరయ్య కాంగ్రెస్ లో చేరిక



కడప, కార్పొరేషన్, సెప్టెంబర్ 12(తరణం విలేఖరి)కడప నగరానికి చెందిన, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు, ప్రస్తుత వైఎస్ఆర్సిపి నేత బండి జకరయ్య తిరిగి తన సొంత గూటికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి ఆధ్వర్యంలో ,పిసిసి అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో ఈరోజు విజయవాడలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా జకరయ్య మాట్లాడుతూ! తిరిగి సొంత గూటికి చేరడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో విజయ జ్యోతి, షర్మిల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల సమయాన్ని కల్లా పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని ఆయన తెలిపారు.

13.09_Thur-Tharanam 1-8.qxd 9/12/2024 7:45 PM Page 3



# లెక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 12(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వెలసిన వినాయక మండపం వద్ద లెక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను సన్మానించిన సచివాలయం కార్యదర్శులు





నెల్లూరు సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )సైదాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శివకుమార్ ను సచివాలయ కార్యదర్శులు సన్మానించారు. సచివాలయంలో పనిచేస్తున్న కార్యదర్శులకు పదోన్నతి రావడంతో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపిడివో శివకుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వంశీ క్రిష్ట,జ్యోతి,రాఘవేంద్ర తదితరులతో పాటు టిడిపి మండల అధ్యక్షుడు మోహన కృష్ణ రెడ్డి,టీడీపీ మండల ఉపాధ్యక్షుడు సురేంద్ర రావు,నాయకులు దిలీప్ కుమార్, కోటయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# సాయి బాబా కు ప్రత్యేక పూజలు



నెల్లూరు సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న సాయి మందిరంలో గురువారం బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు విరివిగా పాల్గొని సాయినాధుడ్ని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా శృతి ,కొందూరు సాయి వర్షిత, నిర్మల వ్యవహరించారు.

# వై.వి.యు లో పోలీస్ ఔట్ పోస్ట్ ను పునఃప్రారంభించాలి

## -జిల్లా ఎస్పీకి టిఎన్ఎస్ఎఫ్ వినతి.



కడప , చిన్న చౌక్, సెప్టెంబరు -12-(తరణం విలేఖరి)- యోగివేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ లో పోలీస్ ఔట్ పోస్టును ప్రారంభించాలని కోరుతూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుకు గురువారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందియొక్క భద్రత దృష్ట్యా యోగివేమన విశ్వవిద్యాలయంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఉండటం శాంతిభద్రతలకు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యార్థులసంఖ్య, నేర సంఘటనలు దృష్ట్యా వైవియూ క్యాంపస్ ప్రత్యేక పోలీసు ఉనికిని కలిగిఉండటం, అత్యవసర పరిస్థితులు, సంఘటనలకు సత్వర పరిష్కారం దక్కుతుందని అన్నారు. పోలీసు ఔట్ పోస్ట్ ని పునఃప్రారంభించడంవల్ల యూనివర్సిటీయొక్క శ్రేయస్సు మరియు భద్రతకు విలువైన పెట్టుబడిగా ఉంటుందని విద్యార్థులు పక్షాన కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైవియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహ, అమృత్, ఫరీద్, అరవింద్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని చంపిన తనయుడు

## మొలకలపూండ్ల లో దారుణ హత్య



నెల్లూరు సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని మొలకలపూండ్ల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. కన్న తండ్రినే కుమారుడు పొట్టన పెట్టుకున్నాడు. ఆస్తుల వివాదం కారణంతో తండ్రి పాలెపు వెంకటేశ్వర్లును ఆయన కుమారుడు శివాజీ బండరాయితో కొట్టి హతమార్చాడు. సంఘటన స్థలికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు.కని పెంచిన కన్నకొడుకే..కాలయముడయ్యాడు. తండ్రిని అతి దారుణంగా బండరాయితో కొట్టి చంపాడు. ఈ సంఘటన సైదాపురం మండలంలో సంచలనం కలిగించింది.. మండలంలోని మొలకలపూండ్ల గ్రామంలో నివాసముంటున్న పాలెపు వెంకటేశ్వర్లు లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకటేశ్వర్లుకు కుమారుడు శివాజీ ఉన్నాడు.. అలాగే సోదరుడు శీను కూడా అక్కడే ఉంటున్నాడు. లారీ డ్రైవర్ గా పనిచేస్తూ వచ్చే మొత్తాన్ని తనకు ఇవ్వకుండా వెంకటేశ్వర్లు సోదరుడు శీను చదువులకు ఇస్తుండడంతో కుమారుడు శివాజీ కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో తండ్రీ కుమారుల మధ్య బుధవారం రాత్రి వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో భాగంగా గురువారం వేకువజామున తండ్రి వెంకటేశ్వర్లును కుమారుడు శివాజీ బండరాయితో మోది అతి దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన గ్రామంలో సంచలనం కలిగించింది.విషయం తెలుసుకున్న సీఐ విజయక్రిష్ణ, ఎస్ఐ క్రాంతికుమార్ అక్కడికి చేరుకునివిచారణ చేపట్టారు.నిందితుడు శివాజీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సీఐ విజయక్రిష్ణ మాట్లాడుతూ.. కుటుంబ కలహాల నేపద్యంలో హత్య జరిగినట్లు తెలుస్తోందని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# పేదల ఇళ్ళ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలే

## ప్రభుత్వం మారిన ఇళ్ల నిర్మాణంలో మార్పు ఏమీ రాలేదు.

## పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి



కమలాపురం, వేంపల్లి, సెప్టెంబర్ 13 (తరణం విలేఖరి)వైకాపా,టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పేదల ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో ఉన్న జగనన్న ఇళ్ళ నిర్మాణ కాలనీలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ ఈ మూడూ మానవుని కనీస అవసరాలు అన్నారు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అనే సామేత పెద్దలు చెప్పడం జరిగిందని చెప్పారు. సొంత ఇల్లు కట్టుకోవడం సామాన్యునికి ఎంత కష్టమో జగనన్న కాలనీలను చూస్తే తెలుస్తుందని చెప్పారు. 50 ఏళ్ల క్రిందటే 1975లో నాటి భారత ప్రధాని ,కాంగ్రెస్ అగ్రనేత ఇందిరా గాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద అందరికీ ఇల్లు సూత్రాన్ని చేర్చి పేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. అప్పటినుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పేర్లతో పేదలకు ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 2004 నుంచి 2014వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 60 లక్షల ఇళ్లు పేదలకు నిర్మించినట్లు తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి, వైకాపా ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. ప్రత్యేకించి జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. వన్ టైం సెటిల్మెంట్ పేరుతో అప్పటికే నిర్మించి ఇచ్చిన ఇళ్లపై 5వేల కోట్ల రూపాయలు పేదల నుండి వసూలు చేసిందని చెప్పారు. 5 ఏళ్లలో 25లక్షల ఇళ్లు నిర్మిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పి కేవలం లక్ష ఇల్లు కూడా నిర్మించలేదని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇచ్చే లక్షా ఎనభై వేల రూపాయలు లబ్ధిదారులకు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఎక్కువ వడ్డీకి అప్పు తెచ్చి లబ్ధిదారులు అప్పుల ఊబిలో కూరుకు పోయినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక ఇళ్ళు నిర్మాణ కార్యక్రమం ఆగిపోయిందని తెలిపారు. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్ళు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అలాగే అర్హత కలిగిన వారికి ఇంటిని మంజూరు చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, సుబ్బరాయుడు, వెంకటేశు , నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

## మూడు లారీలలో నిత్యవసర సరుకుల పంపిణి.



మదనపల్లి సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విజయవాడ వరద బాధితుల కు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నిలిచింది. బుధవారం రాత్రి మదనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించి వరద బాధితులకు అండగా నిలచి ఆదు కోవడం కోసం నిత్యవసర సరుకులను, కుర గాయలు, వంట సరకులు, రగ్గులు పంపిణి చేయ దానికి గాను రాత్రి మూడు లారీల్లో సరుకులు లోడ్ చేసి పంపడం జరిగింది. ఈ వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి సాగ నంపారు. విజయవాడ నందు బాధిత కుటుంబాలకు పంపిణీ చేయ దానికి మదనపల్లి నుండి విజయవాడకి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలా సంబవించి నప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పధం తో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబం ముందుకొచ్చి వరద బాధితులకు అండగా నిలవడానికి నిత్యావసర సరకులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప రావు, మైనార్టీ నాయకులు ఎస్ ఎం రఫీ, తులసి రామకృష్ణ, గుర్రప్ప నాయుడు, జీవి నాయుడు, భాస్కర్, పూలకుంట్ల హరి, నవీన్ చౌదరి, షం షీర్, నాగార్జున బాబు తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో సహాయక చర్యల్లోమూడవరోజు పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే





కమలాపురం, సెప్టెంబర్ 13(తరణం విలేఖరి) విజయవాడ జక్కంపూడి వరద ప్రాంతాల్లో మూడో రోజుకమలాపురంఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిపర్యటిస్తూ, ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు, ఆహారం, మెడిసిన్స్ అందుతున్నాయా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకుంటూ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలందరికీ సహాయం అందేలాగా చేస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది అని, భయపడాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసానిచ్చారు. బ్లాక్,బ్లాక్ అధికారులతో కలిసి వెళ్లి, నష్ట పోయిన ప్రతి కుటుంబం యొక్క డేటాని నమోదు చేసుకోవాలని, ఇంకా పలు సూచనలు అధికారులకు తెలియజేశారు కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి .అనంతరం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర్ రావు తో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లి అధికారులకు సూచనలు తెలియజేశారు

# తెలంగాణ లో మహిళా కళాశాల కు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం పై హర్షం.

## ఎపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి.



మదనపల్లి సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) తెలంగాణ గౌరవ ప్రతిష్ట కు స్ఫూర్తి గా మహిళా కళాశాల కు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన దీనిపై స్పందిస్తూ వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిని వీర నారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనలో భూదోపిడీ కి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్ర లో ఆమె స్థానాన్ని పదిలంగా నిలి పిందన్నారు. అలాంటి దీర మహిళ ను గౌరవిస్తూ, ఆమె ఆశయాల తో యువత ను చైతన్య పరిచేలా మహిళా కళాశాల కు ఆమె పేరు పెట్టడం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా ఆమె స్ఫూర్తి ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి చాకలి ఐలమ్మ పేరను ప్రభుత్వ రంగ సంస్థ లకు పెట్టాలని రాష్ట్ర రజక సంఘాలు తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన ఐలమ్మ శక్తి సామర్థ్యాలను గుర్తించా లన్నారు. రజక జాతి అభ్యున్నటి కోసం నిస్వార్థం గా సేవలు అందిస్తున్న రజక మహిళలకు గౌరవ స్థానం కల్పించాలని కోరారు.

# అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గాజుల భాస్కర్

## శుభాకాంక్షలు తెలిపిన మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్.



మదనపల్లి సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు వైఎస్.షర్మిల రెడ్డి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గాజుల భాస్కర్ ను నియమినించడం పట్ల మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గాజుల భాస్కర్ కు ఎపిసిసి బాధ్యతాయుతమైన పదవిని ఎంతో నమ్మకంతో అప్పగించడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి అయన కృషి చేస్తారని, ఇందులో తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని రెడ్డి సాహెబ్ స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తో కలసి మదనపల్లి నియోజకవర్గం లో పార్టీ ని కార్యకర్తలతోను, పార్టీ శ్రేణులతోనూ సమన్వయం చేసుకొని పార్టీ పునర్నిర్మాణం లో భాగస్వాములు అవుతామన్నారు.

# డ్రగ్స్ పై యువతకు అవగాహన సదస్సు

- పదిమందికి ఆదర్శంగా ఉండాలి
- మంచిని స్వీకరించాలి, చెడును విడనాడాలి
- జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలి

## -గ్రామానికి,మండలానికి,జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలి



ఒంటిమిట్ట సెప్టెంబరు 12 తరణం విలేఖరి డ్రగ్స్, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి హరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ అన్నారు. గురువారం చింతరాజుపల్లి గ్రామంలోని యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకుంటారని వారికి సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారిని కోరారు. చిన్నతనం నుండి మంచి అలవాట్లను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామంలో ఒకరు ఉన్నతమైన స్థాయికి ఎదిగితే, వారిని ఆదర్శంగా చూసుకొని మరి కొంతమంది ఉన్నత స్థానానికి చేరుతారని అన్నారు. ప్రతి యువతలోనూ ఏదో ఒకటి సాధించాలనే తపనను ఉంటుందని, కానీ దానిని సద్వినియోగం చేసుకునే గుణం మాత్రమే మనిషి అలవాటు చేసుకోవాలని అన్నారు. చెడు వ్యసనాలకు పోయి పోలీసులకు పట్టుబడి తమ జీవితాలను ఎంతోమంది యువత నాశనం చేసుకుంటున్నారని అన్నారు, తమ పిల్లలకు చిన్నతనం నుండే మంచి అలవాట్లను నేర్పించాలని, దానివల్ల గ్రామము, మండలము, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు లభిస్తుందని అన్నారు. మంచి గుణాలు కలిగిన వారిని, మంచి పనులు చేసిన వారిని ఇతరుల జీవితాంతం గుర్తుంచుకుంటారని, అందువలన ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లను అలవాటు చేసుకోవాలని అన్నారు. పెద్దలు చెప్పిన మాటలను గ్రహించి అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలని, చెడును విడనాడాలని యువతను కోరారు. ఎవరైతే మంచి అలవాట్లను ఏర్పరచుకుంటారో అలాంటి వారి జీవితంలో ఉన్నతమైన స్థానానికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం మిట్స్ విద్యార్థులు 51 వేలు సీఎం సహాయనిధికి విరాళం

## కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్.



మదనపల్లి సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు యన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో యన్.ఎస్.ఎస్ వాలంటర్లు విజయవాడ వరద బాధితుల కోసం కలశాలలోని విద్యార్థులు తో కలిసి 51 వేల రూపాయలు సీఎం సహాయనిధికి విరాళం గా అందించినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. గురువారం కళాశాల లోని విద్యార్థులు మరియు అధ్యాపకులు తమవంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం అందిచినట్లు ఆయన పేర్కొన్నారు. తల్లి దండ్రులిచ్చే నగదును దాచి పెట్టుకున్న విద్యార్థులు, విజయవాడ లో సంభవించిన వరదలకు తమవంతు ప్రజలను ఆదుకునేందుకు కళాశాల లోని యన్.ఎస్.ఎస్ వాలంటర్లు ముందుకు వచ్చారని, వారి ఆధ్వర్యంలో రూ.51 వేల నగదును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, యన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, యన్.ఎస్.ఎస్ వాలంటర్లు పాల్గొన్నారు.

# ఎఫ్ పిఓలు తమ రైతులు జి ఏ పి సర్టిఫికెట్ పొందడానికి కృషి చేయాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



రాయచోటి, సెప్టెంబర్ 12( తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నుకోబడిన ఎనిమిది ఎఫ్ పి ఓ లు తమ రైతులకు ఐ ఎన్ డి . జి ఏ పి సర్టిఫికెట్ పొందడానికి కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ ఎఫ్ పి ఓలకు సూచించారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోజిఏపీ పొలంబడిపై అంతర్గత తనిఖీదారులకు , క్యూ ఎం ఎస్ మేనేజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 28 మండలాల్లో జి ఏ పి పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇందులో 23 మండలాలు వేరుశనగ పంట, 3 మండలాలు వరి పంట, 2 మండలాలు సజ్జ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలో ఎన్నుకోబడిన ఎనిమిది ఎఫ్ పి ఓ లు తమ రైతులకు ఐ ఎన్ డి . జి ఏ పి సర్టిఫికెట్ పొందడానికి కృషి చేయాలన్నారు. దీనివలన రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధరలను పొందడమే కాకుండా లబ్ధి కూడా చేకూరుతుందన్నారు. ఏపీ ఎస్ ఓ పి సి ఎ ధ్రువీకరణ సంస్థ గుంటూరు నుంచి వచ్చిన తరుణ్ రెడ్డి అంతర్గత తనిఖీదారులకు తమ విధులు , బాధితులపై శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల తనిఖీ జాబితాలను ఏ విధంగా పూరించాలో శిక్షణ ఇచ్చారు.

# రాపూరు లో మద్యం మత్తులో ఆటో డ్రైవర్ హల్ చల్..



నెల్లూరు సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ హల్ చేశాడు.. దీంతో పలు దుకాణాలు, తోపుడు బండ్లు దెబ్బతిన్నాయి..రోడ్లపై ప్రజలు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటన నెల్లూరు జిల్లా రాపూరులో చోటుచేసుకుంది.రాపూరు బస్టాండులో బుధవారం రాత్రి టాటా ఏసి ప్యాసింజరు ఆటో డ్రైవర్ పూటుగా మద్యం సేవించి ఆటోతో బీభత్సం సృష్టించాడు. పూల దుకాణాలు, పాల అంగళ్ళు, తోపుడు బండ్లపై ఆటో వెళ్ళడంతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. మోటారు సైకిల్ పాక్షికంగా దెబ్బతింది. ఆటో డ్రైవర్ మౌలా.. మద్యం మత్తులో వేగంగా తోపుడు బండ్లను డీ కొట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. రోడ్లపై పండ్లు, కాయలు వంటివి చెల్లాచెదురుగా పడిపోయాయి. డ్రైవర్ ను పట్టుకుని రాపూరు పోలీస్ స్టేషన్ లో స్దానికులు అప్పగించారు.

# హత్య... ఆత్మహత్య

## చెడిమాలలో భూమిలో నుంచి వెలికి తీసిన మృతదేహం..



నెల్లూరు సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )చిల్లకూరు మండలంలోని చేడిమాల సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వెంకటేశ్వర్లు మృతదేహాన్ని వెలికి తీసి అధికారులు శవ పంచనామా చేశారు.చిల్లకూరు మండలంలోని తొణుకుమాల ప్రాంతంలోని మామిడి తోటలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు రెండు రోజులుగా కనపడక మృతి చెంది ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు ఎస్ఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ..శవ పంచనామా అధికారుల సమక్షంలో జరిగిందని, విచారణ చేపట్టామని వివరించారు.

# ఎమ్మెల్యే బీవీ ని విమర్శించే అర్హత స్థాయి నీకు లేదు



కర్నూల్ సెప్టెంబర్ 12 తరణం బ్యూరో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ కాశీం వలి మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్సీపి కార్యాలయంలో మీడియా సమావేశంలో గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా పొలాలకు ఇచ్చిన నీటి గురించి ఎల్ ఎల్ సి మాజీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఆయనకు ఎల్ ఎల్ సి డైరెక్టర్ పదవి రావడానికి కారణమైన బీవీ జయనాగేశ్వర రెడ్డి ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నువ్వు వార్డు మెంబరు కాదు, సర్పంచ్ కాదు, ఎంపిటిసి కాదు, జెడ్పిటిసి కాదు నువ్వు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. నీకు ఆయన్ని విమర్శించే అర్హత ఎక్కడిది. జి ఆర్ పి గురించి బీవీ కి అవగాహన లేదు అని అనడం హాస్యాస్పదం. మా పార్టీలో చీటర్లు ట్యూటర్లు ఉన్నారని అన్నారు. కొంతకాలం ఆగితే మీ పార్టీ ఇంచార్జ్ కు చీటర్లు ఎవరో ట్యూటర్లు ఎవరో తొందర్లోనే తెలుస్తుంది. సాగు నీటిపై అబద్దాలు చెప్పాల్సిన అవసరం మా నాయకునికి లేదు. పూలచింత గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ నుంచి ఎంత నీరు పారుతుంది అనేది మీరు ఎల్ఎల్ సి,జిఆర్ పి వాళ్ల దగ్గర లెక్కలు తీసుకువచ్చి చూపించారు. కానీ పూల చింత గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ఓపెన్ కెనాల్, కైరవాడి దగ్గర్నుంచి కొట్టాల, ఇబ్రహీంపురం,మాచపురం, మీదుగా రిజర్వాయర్ లోకి వస్తుంది. ఓపెన్ కెనాల్ ద్వారా వచ్చే నీటితో కైరవాడి,కొట్టాల, ఇబ్రహీంపురం,మాచాపురం, పూల చింత రైతులు కొన్ని వందల ఎకరాలు కాలువ ద్వారా వచ్చే నీటితో అనధికారికంగా పంటలు పండించుకున్నారు. వాళ్లు రైతులు కాదా కేవలం మీరు చూపించిన అధికారిక లెక్కలు కాకుండా అక్కడికి వెళ్లి పరిశీలిస్తే ఎన్ని ఎకరాలకు నీరుపారుతుందో తెలుస్తుంది. చిలకలడోన రిజర్వాయర్ గురించి నువ్వు మాట్లాడడం జరిగింది. వైసిపి గవర్నమెంట్ ఉన్నప్పుడు కడగొమ్మ దగ్గర తూము పగలగొడితే మీరే ఆరోజు మా ప్రక్కన కూర్చుని అప్పటి ఎమ్మెల్యే అయినటువంటి చెన్నకేశవరెడ్డిని విమర్శించడం జరిగింది. ఈరోజు చెన్నకేశవ రెడ్డి గారు నీకు దేవుడైనాడు. ఆరోజు ఎక్కడికి పోయారు. మీరు.ఈ విధంగా రెండు నాలుకల ధోరణి నీకు మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నందవరం తెలుగుదేశం పార్టీ నాయకులు లచ్చప్ప, హేలహర్వి నారాయణరెడ్డి, చిన్న కొత్తిలి బ్రహ్మానందరెడ్డి, ధర్మాపురం గోపాల్ పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఇంటికి అరికెపూడి గాంధీ..పరిస్థితీ మరింత ఉద్రిక్తం, పలువురు అరెస్ట్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నంత పని చేశారు. చేసిన సవాలు మేరకు ఆయన కొండాపూర్ లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి తన అనుచరులతో కిలిసి భారీ కాన్వాయ్ తో వెళ్లారు. ఈ క్రమంలోనే ఆయనను మార్గమధ్యలో గచ్చిబౌలి పోలీసులు అడ్డుకున్నా..ఎట్టకేలకు కౌశిక్ రెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే గేట్లు తెరిచి ఉండటంతో అప్రమత్తమైన పోలీసులు గేటును మూసివేసి బారికేడ్లు పెట్టారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఓ క్రమంలో కార్యకర్తలను పోలీసులు అదుపు చేయలేకపోయారు. అదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎదురవ్వగా పరిస్థితి మరింత ఉద్రక్తంగా మారింది. ఈ క్రమంలో ఇరు పార్టీ నాయకులు మధ్య తోపులాట జరిగి గుడ్లు, టమాటాలు చెప్పులతో పరస్పరం దాడికి దిగారు. మరోవైపు కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా అరికపూడి గాంధీ అనుచరులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గేటు దూకేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్రకుల గణనను వెంటనే చేపట్టాలి

## రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను స్వాగతిస్తున్నాం

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు..ఉప్పరి శేఖర్ సగర



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. కుల గణనను మూడు నెలల్లో నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేయడాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, తెలంగాణ సగర సంగం రాష్ట్ర కమిటీగా స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతుల శ్రీనివాస్ గౌడ్ కృషి అభినందనీయమని శేఖర్ సగర అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుక బాటుకు లోనవుతున్న అనేక కులాల ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాట మారుస్తూ కాలయాపన చేస్తూ బీసీల ను ఓట్ల కోసమే వాడుకుంటూ వదిలేస్తున్నారని ఆరో పించారు. భవిష్యత్తులో ఇక బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే రోజులు ఆసన్న మవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం మొండి వైఖరినితో కాకుండా హైకోర్టు ఇచ్చిన ఆదేశాను సారం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా విధానాలను మార్చుకొని దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేష న్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించడానికి బీసీలంతా ఏకమవడం ఖాయమని అన్నారు.

# శివాజీ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు మహా అన్నదానం పాల్గొన్న సీఐ సైదారావు

## చైర్మన్ రాజుర సత్యం







ఖానాపూర్ సెప్టెంబర్ 12(తరణం బ్యూరో ) వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ గణేష్ మండపంలో గురువారం మహా అన్నదానం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదారావు ఎస్సై జి లింబాద్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ పడాల రాజశేఖర్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ కిషోర్ ద్యావతి రాజేశ్వర్ తుమ్మణ పల్లి లక్ష్మణ్ గుగ్గిల రాజేందర్ గౌడ్ కారింగుల సుమన్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం శివాజీ నగర్ గణేష్ మండలి అధ్యక్షులు వేల్పుల రమేష్ కార్యదర్శి పెరుమాళ్ళ హరీష్ సింగ్ ప్రవీణ్ శివాజీ దుర్గి అజయ్ మనోజ్ చింటూ సిల్వేరి సత్యం వేణు తదితరులు అతిథులకు సన్మానించారు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుని కృపకు పాత్రులయ్యారు గత నాలుగు దశాబ్దాలకు పైబడి గణేష్ ఉత్సవాలను పట్టణం లో శివాజినగర్ వాసులు నిర్వహిస్తున్నారు పోటా పోటీగా పద్మావతి నగర్ విద్యానగర్ శ్రీ రామ్ నగర్ ఇంద్రానగర్ అంబేద్కర్ నగర్,గాంధీనగర్ శాంతినగర్ గణేష్ మండలాల్లో సైతం నిర్వాహకులు అన్నదానాలు ప్రత్యేక కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితుగా నడుస్తుంది శాంతి భద్రతలకు బంగం వాటిల్లకుండా సామరస్యంగా వినాయక నిమజ్జనం ఊరేగింపులు జరగాలని పోలీస్ శాఖ స్థానిక హిందూ ఉత్సవ సమితి మున్సిపల్,రెవెన్యూ శాఖ అధికారులు కోరుతున్నారు

# త్రిబుల్ ఐటీ లో విద్యతోపాటు సౌకర్యాలు మెరుగుపరచాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు





నిర్మల్ సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి త్రిబుల్ ఐటీ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ సాయంత్రం ఐఐఐటీ బాసర విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఉపకులపతి, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటీ విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. కళాశాలలో పరిపాలన, మౌళిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పన వంటి విషయాలలో పురోగతిని సాధించినట్లు తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్ ల తోపాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, పలు ప్రైవేటు కంపనీలలో ఐ ఐ ఐ టీ బాసర విద్యార్థులు భారీ సంఖ్యలో కొలువులు సాధిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో భాగంగా, 89 మంది విద్యార్థులు ఏఈఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, క్యాంప స్ ప్లేస్మెంట్ ఉద్యోగాల తో పాటు ప్రయివేట్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు స్పోర్ట్స్, కల్చరల్ వంటి వివిధ అంశాలలో శిక్షణలు అందించాలని, సంబంధిత కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష ఆదేశించారు. ఈ సమావేశంలో ఐఐఐటీ బాసర ఉపకులపతి ప్రొఫెసర్ వెంకటరమణ, పరిపాలనా విభాగపు అధికారి రణధీర్ సాగి, అసోసియేటెడ్ డీన్స్ మహేష్, పావని లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలువు

## కాంగ్రెస్ కండువా కప్పుకోలేదా, చేరింది అవాస్తవమా ప్రతిపక్ష పార్టీలోనే ఉన్నా అన్నావు కదా..భారాస పార్టీ ఆఫీసుకురా

## ఊసరవెల్లిలా రంగులు మార్చడం గాంధీకే సాధ్యం శేరిలింగంపల్లి ప్రజలు అరికెపూడికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వాల్సిన పదవిని పార్టీ మారి అధికార పార్టీ కాంగ్రెస్ కండువా కుప్పుకున్న అరికెపూడికి ఇవ్వడం అన్యాయమన్నారు. అరికె పూడి గాంధీకి సిగ్గు ఉంటే రాజీనామా చేసి గెలిచి పదవిని తీసుకోవాలని సవాల్ విసిరారు. తాను పార్టీ మారలేనని అంటూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కుప్పుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సవట రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించిన పాపానికి వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు శేరిలింగంపల్లిలో భారాసను గెలిపిస్తే తానే గెలిచినట్లుగా బిల్డప్ ఇస్తూ ఇప్పుడు నిజాన్ని అబద్ధం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. తాను ప్రతిపక్షంలోనే ఉన్నానని చెప్పడంపై తీవ్ర స్థాయిలో రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంది నీవు కాదా అరికెపూడి గాంధీ అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా నీ నోటితో నువ్వు చెప్పింది కూడా అవాస్తవమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లోకి వెళ్తున్నానని ప్రకటించింది కూడా నువ్వు కాదా అరికెపూడి గాంధీ అని నిలదీశారు. అరికెపూడి గాంధీ ఇన్నాళ్లు ప్రజలను మోసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారని వెల్లడించారు. అరికెపూడి గాంధీ వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అరికెపూడి గాంధీపై భారాస పోరాటం చేయనున్న ట్లు వెల్లడించారు. శేరిలింగం పల్లి ప్రజలకు అండగా భారాస ఉంటుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఊసరవిల్లి లాంటి అరికెపూడి గాంధీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నువ్వు నాన్ లోకల్, నేను లోకల్ రేపు తేల్చుకుందాం...

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడిలా తాను పార్టీ మారలేదని హుజురాబా ద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ బీఫామ్ పై గెలిచి బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఆయన తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల వరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి ఆయన ఇంటిపై గులాబీ జెండా ఎగరవేస్తానని సవాల్ విసిరిన కౌశిక్ రెడ్డి కొండాపూర్ లోని తన ఇంటి వద్దనే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి గాంధీని ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాను ప్రతిపక్ష నాయకుడినే అని చెబుతున్న గాంధీది,తనది ఒకే పార్టీ కాబట్టి ఆయన ఇంటికి వెళ్లి జెండా కప్పి బీఆర్ఎస్ భవన్ కు తీసుకువెళ్తానని తాను చెప్పానని, కానీ కొట్టుకునేందుకు, తన్ను కునేందుకు కాదని కౌశిక్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యంలో తన్నుకోవడమే పరిష్కారం అంటే గాంధీ ఒక్కడు వస్తే తాను సిద్ధమేనని చెప్పారు. అయినా గాంధీ 60 ఏళ్ల వృద్ధుడు అని, తాను39 ఏళ్ల యువకుడినని చెప్పారు. తాను గాంధీ ఇంటికిబయలుదేరుతా అనగానే తన ఇంటి చుట్టూ కంచెలు వేశారని, పోలీసులను పంపి గృహ నిర్బంధం చేశారనిమండిపడ్డారు. గాంధీ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడుఇద్దరం కలిసి బీఆర్ఎస్ భవన్ కు వెళ్లామనడంలో తప్పే ముందని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఆమాత్రందానికి గాంధీ ఎందుకు ఉ లిక్కిపడుతున్నారనినిలదీశారు. గాంధీ పార్టీ మారనప్పుడు బీఆర్ఎస్ జెండా కప్పుకోవడానికి ఎందుకు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరనపపుడుబీఆర్ఎస్ జెండా కప్పు కోవడానికి ఎందుకుభయపడుతున్నారని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు.కౌశిక్ రెడ్డి బ్రోకర్ అన్న గాంధీ వ్యాఖ్యలపై ఆయన మండి పడ్డారు. చంద్రబాబును, కేసీఆర్ ను అందరిని మోసం చేసింది గాంధీ అని, ఆయనే అసలైన బ్రోకర్ అంటూ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్ లో ఈటెల రాజేందరన్ ను ఓడించి బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన వ్యక్తినని, తమరు వాడేభాష శేరిలింగంపల్లి ప్రజలు చూస్తున్నారన్నారు. తాను తెలంగాణ గడ్డ మీద పుట్టిన వ్యక్తినని, గాంధీలా ఎక్కడి నుండో రాలేదన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద భారీ బందోబస్తుశుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి బయలుదేరి గాంధీ ఇంటికి వెళ్లామని, పార్టీ కార్య కర్తలందరూ రావాలని బీఆర్ఎస్ శ్రేణులకు కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీకి తనకు ఏమైనా భూమి పంచాయితీ ఉందా..? ఇద్దరం తన్నుకోడానికి అని వ్యాఖ్యానించారు. "మీ స్వార్థం కోసం, భూ పంచాయితీల కోసం పార్టీ మారడం గాంధీకి పరిపాటి. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలి. చీరలు, గాజుల భాష రేవంత్ రెడ్డిని చూసే నేర్చుకున్నా." అని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఎంసిపిఐ(యు) నివాళి




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి):రాజ కీయవేత్త, పీడిత వర్గాల ప్రియతమ నేత,సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల ఎంసిపిఐ(యు) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. అనారోగ్యంతో పోరాడుతూ ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించారన్న వార్త భారత వామపక్ష శ్రేణులను, శ్రామిక వర్గ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణం వామపక్ష, ప్రజాతంత్ర ఐక్య ఉద్యమాలకు తీరని లోటు. దేశంలో పాలకవర్గాలు ప్రజల మధ్యన కుల మత తత్వాలు బలంగా రుద్దుతున్న ప్రస్తుత పరిస్థితు లలో ప్రజలను చైతన్యపరిచి దోపిడీ, అవకాశవాద రాజకీ య విధానాలను ఎండగట్టే ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేసే సమయంలో కామ్రేడ్ ఏచూరి మరణం తీరని నష్టం. దేశ రాజకీయాలలో వామపక్ష రాజకీయ నేతగా క్రియాశీలక పాత్ర పోషించిన ఏచూరి ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలలో ఆయన లేని లోటు తీవ్ర నష్టం. అనారోగ్య మరణానికి ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ, మియాపూర్ డివిజన్ కమిటీ, కార్యదర్శులు మైదం శెట్టి రమేష్, ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సిపిఎం శ్రేణులకు, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

13.09_Thur-Tharanam 1-8.qxd 9/12/2024 7:45 PM Page 6



# ఎమ్మెల్యే గాంధీ బిఆర్ఎస్సా..కాంగ్రెస్సా

### అయోమయంలో నియోజకవర్గ ప్రజలు పీఏసీ పెట్టిన పేచి సీఎం రేవంత్ రెడ్డి

### గతంలో టిడిపి ఎమ్మెల్యేగా, రెండుసార్లు టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా, మూడోసారి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజక వర్గంలో రాజకీయం మహ వేడికింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జూలై 13వ తేదీన తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు పత్రికలలో, టీవీల్లో మీడియాలో కథనాలు వచ్చాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి సమక్షంలో చేరుతున్నట్లు స్వయానా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మీడియా ద్వారా ప్రకటన చేశారు. కానీ ఇప్పుడు ప్రస్తుతం పిఏసి చైర్మన్ తీసుకొని తాను ప్రతిపక్ష పార్టీ నంటు మరోసారి మీడియా ముందు తన మాటల గారడిని వినిపించడంతో ఒక్కసారిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలలో, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ వర్గాలలో అసంతృప్తి గానం వినిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోనే అరికెపూడి గాంధీ పైన ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో కూడ తెలుసుకోలేని స్థితిలో ఉన్నారని శేరిలింగంపల్లి ప్రజలు అంటున్నారు. ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకొని ఓట్లు వేశాం ఛి ఛి అంటూ చిదర కొడుతున్నరు. గాంధీ అంటే ఎంతో గౌరవంగా ఉన్న వ్యక్తి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఆయనకు ఓటు వేసి గెలిపించాం కానీ ఇలాంటి వ్యక్తిని ఎన్నుకున్నామా అంటూ ప్రజలు మదన పడుతున్నారు. ఇంత చిల్లర రాజకీయాలు చిల్లర మాటలు చిల్లర వాగ్దానాలు చేసే వ్యక్తిని తాము ఎక్కడ చూడలేదని పదవుల కోసం అబద్దాలాడే వ్యక్తి ఒక అరికెపూడి గాంధీ మాత్రమే అని శేరిలింగంపల్లి ప్రజలు బగ్గున మండుతున్నా రు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే గాంధీ

ఎమ్మెల్యే బిఆర్ఎస్సా.? కాంగ్రెస్సా..? ఆయన స్వలాభం కోసమే తప్ప ప్రజల శ్రేయస్సు కోసమో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారలేదని ఘాటుగానే విమర్శలు వెలువెత్తుతున్నాయి. "సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయం కాదు" తెలంగాణ రాష్ట్ర సీయేం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని ఇప్పుడు అది ఆలయ కండువా అని చెప్పడంపై ప్రజలు మండి పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయం కాదు, సీఎం ఏమి పూజారికాదు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీఏంగా ఉన్న హెరీదాలోనే గాంధీ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విషయం మర్చిపోయినట్లుగా అంతేకాదండోయ్ సాక్షాత్తుగా గాంధీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విషయాన్ని కూడా మర్చి పోయినట్లుగానే ఇది ప్రజలకు పార్టీ కార్యకర్తలకు చెవిలో పువ్వులు పెడుతున్నారా..? వేసుకున్న కండువా దేవాలయం కండువా అసలే కాదని శేరిలింగంపల్లి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పదవుల కోసం పార్టీ మారలేదు అని చెప్తున్నారు.మరి ఎందుకు పిఏసి చైర్మన్ పదవిని తీసుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరు పెట్టుకుని అబద్దాలు చెబుతున్నారని ప్రజలు ఎమ్మెల్యే మాటలు విని అసహ్యించుకుంటున్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఎమ్మెల్యే గాంధీ భయపడి పార్టీ మారలేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ పెద్దలు పిఏసి చైర్మన్ పదవి ఇచ్చి ఈ విధంగా మాట్లాడిపిస్తున్నారని అసలు ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. తెలుగుదేశం పార్టీ హాయంలో ఎమ్మెల్యేగా మొదటిసారి గెలుపొందిన కొంతకాలంలోనే ఆ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరి 2 దపాలు ఎమ్మెల్యేగా పనిచేసి కోట్లాది రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని మర్చిపోయి సీఎం రేవంత్ రెడ్డి హాయంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తాను పార్టీ కండువా కప్పుకోలేదు అనడం ఆస్యాస్పదంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# హైడ్రా అనుమతిస్తేనే ఇంటి నిర్మాణం

### ఎన్వోసీ తప్పనిసరి చేస్తూ సర్కారు మెలిక

### చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)కు మరిన్ని అధికారాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలిసింది. చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)కు మరిన్ని అధికారాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలిసింది. నీటి వనరుల సమీప ప్లాట్ లలో ఇకనుంచి ఇంటి అనుమతులు పొందాలంటే హైడ్రా నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం(ఎన్వోసీ) తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులిచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఎక్కడైనా ఎఫ్ఎఎల్, బఫర్ జోనల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఇంటి నంబరును రద్దుచేయడంతో పాటు కరెంటు, నల్లా కనెక్షన్లను కూడా తొలగించేందుకు ఉత్తర్వులు వెలువడతాయని తెలిసింది. ఇప్పటివరకు ఇంటి అనుమతుల కోసం ఉన్న టౌన్ ప్లానింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ దాని అధికారాలను ఎలాంటి చట్టబద్ధత లేని హైడ్రాకు అప్పగించాలని చూడడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.చట్టబద్ధంగా టౌన్ ప్లానింగ్ సహజంగా ఇంటి అనుమతులు జారీచేసేందుకు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో టౌన్ ప్లానింగ్ పేరుతో చట్టబద్ధమైన వ్యవస్థ పనిచేస్తున్న విషయం విదితమే. అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించిన తర్వాత అన్నీ సవ్యంగా ఉంటేనే ఈ విభాగం అనుమతుల కోసం సిఫారసు చేస్తుంది. టౌన్ ప్లానింగ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన దరఖాస్తులకు మున్సిపల్ కమిషనర్ లు అను మతులు జారీచేస్తారు. ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లు పరిధిలోని చెరువులు, రిజర్వాయర్లు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ భూములు తదితర అంశాల సమగ్ర సమాచారం టౌన్ ప్లానింగ్ విభాగం వద్ద నిక్షిప్తమై ఉన్నది. అంతేకాదు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమల లోకి తెచ్చిన టీఎస్ బీపాస్ సింగిల్ విండో విధానంలో దరఖాస్తుదారులు ఎక్కడికీ తిరగకుండానే ఆన్ లైన్ ద్వారా శీఘ్రగతిన అనుమతులు పొందే వీలున్నది. టౌన్ ప్లానింగ్ విభాగం బఫర్ జోన్, ఎఫ్టిఎల్ వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతులు జారీచేస్తుంది. వారి బాధ్యత పోలీస్ శాఖకు? కూల్చివేతల కోసం హైడ్రా పోలీస్ స్టేషన్ లను ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఇంటి అనుమతులకు హైడ్రా నుంచి ఎన్వోసీ పొందాలనడం విమర్శలకు తావిస్తున్నది. టౌన్ ప్లానింగ్ నిపుణులైన సివిల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్ లు చేయాల్సిన పనులను పోలీసు శాఖ ఆధీనంలోకి తెస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బఫర్ జోన్ లు, ఎఫ్టిఎల్ నిర్ధారణ హైడ్రాకు ఎలా సాధ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ల నిర్ధారణ హైడ్రాకు అప్ప గించాలంటే హైడ్రాలో టౌన్ ప్లానింగ్ అధికారులను నియమించుకోవాల్సి ఉంటుంది. అంటే, కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఇంతకాలం టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసిన సిబ్బంది ఇకనుంచి హైడ్రా ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పవచ్చు. దీనివల్ల ప్రభుత్వం ఎలాంటి మార్పు ఆశిస్తున్నదో అంతు బట్టడంలేదు.చట్టబద్ధత లేని సంస్థకు మరిన్ని అధికారాలా?హైడ్రాకు అసలు చట్టబద్ధతే లేదని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్న క్రమంలో దానికి మరిన్ని అధికారాలు కల్పిస్తుండడం చర్చనీయాంశమైంది. అక్రమంగా అనుమతులు జారీచేసే అధికారులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి దేశంలో ఎక్కడా లేనివిధంగా అనాధిగా వస్తున్న టౌన్ ప్లానింగ్ వ్యవస్థనే నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం వివాదాస్పద మవుతున్నది. దీనివల్ల భవిష్యత్తులో ఇంటి అనుమతి కోసం వెళ్లేవారు హైడ్రా చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమ వుతున్నది.

# ప్రేమ పెండ్లి పేరా బాలికనుచేరబట్టిన చాంద్ కుమార్ కు 20 సంవత్సరాల జైలు శిక్ష జరిమానా

ఖానాపూర్ సెప్టెంబర్ 12(తరణం బ్యూరో )ప్రేమ పేరుతో పెండ్లి చేసుకుంటానని తప్పుడు వాగ్దానాలు చేసి మోసపూరిత మయా మాటలు చెప్పి బాదిత మైనర్ బాలికను పలు మార్లు శారీరకంగా వాడుకున్న నేరస్థుడు చాంద్ కుమార్ మారావికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష 15వందల రూపాయల జరిమానా ఫ్యాక్సో కోర్టు విధించినట్లు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎస్సై జి లింబాద్రి తెలిపారు వివరాలలోకి వెళితే 2023లొ మహారాష్ట్రకు చెందిన ఫిర్యాది అయిన దుర్కే బాలాజీ ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో తన భార్య పిల్లలతో నివాసం ఉంటు శ్రీ సాయి ఇండస్ట్రీస్లో సిమెంట్ ఇటుకలను తయారు చేస్తూ, కూలీ పనులు చేస్తూ జీవిస్తుండేవాడని అన్నారు ఇదే ఇండస్ట్రీలోమధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నేరస్థుడు చాంద్ కుమార్ కూలీగకలిసి పని చేశారు నిందితుడు తన లైంగిక వాంఛ తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఫిర్యాది కూతురు అయిన బాధిత మైనర్ బాలికను తప్పుడు వాగ్దానాలు చేసి, ఆమెను ప్రేమిస్తున్నానని, ఆమెను వివాహం చేసుకుంటానని మోసపూరిత మయా మాటలు చెప్పి ఆమెను శారీరకంగా పలుమార్లు వాడుకున్నాడు. పథకం ప్రకారం బాధితురాలు మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, ఆమెను నిందితుని స్వస్థలమైన మధ్యప్రదేశ్కు తీసుకెళ్లి నిర్భందించి అనేక సార్లు శారీరకంగా వాడుకున్నాడని తెలిపారు ఫిర్యాదుదారుడు దుర్కే బాలాజీ పోలీస్ స్టేషన్ లొ దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసి అనంతరం నేరస్తుని అరెస్టు చేసి, పరిశోదన చేసిన చార్జిషీట్ ను కోర్టులో దాఖలుచేసారుఅనంతరం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశ్వాస్ రెడ్డి 15 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, సాక్షులు చెప్పిన సాక్షం కోర్టులో రుజువు కావడంతొ నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జ్ పోకసో కర్ణ కుమార్ నేరస్తుడుచాంద్ కుమార్కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష 15వందల రూపాయల జరిమానా విధిస్తూ ఈ రోజు గురువారం తీర్పు వెల్లడించారు. నేరస్తున్నికి శిక్ష పడడంలో కృషి చేసిన పూర్వ నిర్మల్ ఎస్ డీపీవో జీవన్ రెడ్డి ని, ప్రస్తుత.డి ఎస్ పి గంగారెడ్డి కోర్ట్ లైసన్ ఆఫీసర్ డల్లు సింగ్,ఎ ఎస్ ఐ ఖానాపూర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అభినందించారు.

# నిర్మల్ జిల్లా లొ ప్రశాంతంగా గణేశ నిమజ్జనాలు జరుపుకోవాలి





గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాట్లు. తోటి మహిళతో కలిమిగా ఎస్పీ నిర్మల్ సెప్టెంబర్ 12(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గలతో పాటు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు ఆయా గణేష్ మండలిల వద్ద మహిళలతో కలిమి గా కలిసి పోయారు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు అడుగడుగున సీసీ కెమెరాలు ఏర్పాటుచెయ్యడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీడాక్టర్ జానకి షర్మిల అన్నారు శుక్రవారం ముదోల్ లో గణేశ్ నిమజ్జనం పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంతతకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ముదొల్ లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే గురువారం మార్గలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుశాఖ సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమజ్జన గోదావరి నదుల ప్రాంతలలో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామనిఎస్పీ వివరించారు నిమజ్జనం సందర్భంగా అధిక సౌండ్ నిచ్చే డీజే లు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు నిర్వాహకులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసులకి సహకారం అందించాలని కోరారు.నిర్మల్ ఖానాపూర్,పట్టణాలతో పాటు మండల, గ్రామాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు జిల్లాఎస్పీ వెంట అవినాష్ కుమార్ ఎ ఎస్పీ ముదోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , ఎస్ఐ సాయి కిరణ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సైన్స్ మ్యూజియం ను విద్యా శాఖకు అప్పగించాలి

### ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల లవకుమార్



కడప సెప్టెంబర్ 12 ( తరణం విలేకరి) కడప జిల్లా లో గతంలో సైన్స్ మ్యూజియం గా ఉన్న భవనాలను విద్యాశాఖ కు అప్పగించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్( ఏఐఎస్ఎ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల లవకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప చెన్నూర్ బస్టాండ్ లో గల సైన్స్ మ్యూజియం లో ప్రస్తుతం ఆధార్ కేంద్రం నడుస్తోందని, సర్వ శిక్ష అభియాన్ ద్వారా సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో అక్కడ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఆ భవనాలను ఆధార్ సెంటర్ కి అప్పగించడం వెనుక ఆంతర్యం ఏమిటి అని జిల్లా స్థాయి అధికారులను ప్రశ్నిస్తున్నామన్నారు. సైన్స్ మ్యూజియం ద్వారా పిల్లలలో సైన్స్ పట్ల అభిరుచి, ఆసక్తి పెంచడానికి సైన్స్ మ్యూజియం ఎంతో ఉపయోగ పడుతూ ఉందన్నారు. సైన్స్ చూసి చేసి నేర్చుకోవడానికి అనువుగా వుండేదనీ అన్నారు. సైన్స్ టీచర్స్ కి కూడా లెర్నింగ్ హబ్ గాను, ఓరియంటేషన్ ఇచ్చుటకు, సందేహాల నివృత్తికి ఉపయోగపడేదనిఈ భవనాలు ప్రత్యేకంగా డిస్ట్రిక్ట్ సైన్స్ సెంటర్ , మ్యూజియం కొరకు సమగ్ర శిక్ష అభియాన్ వారిచే కట్టించ బడి, లక్షల విలువ గల సైన్స్ పరికరాలు వున్నా కూడా ఎందుకు ప్రభుత్వం ఇతరులకు భవనాలను అప్పగిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.. టైం టేబుల్ ప్రకారం స్కూల్ పిల్లలను సైన్స్ మ్యూజియం సందర్శించి సైన్స్ పట్ల మరింత మక్కువ ఏర్పడేటట్లు చేయవచ్చునని తెలియ చేసారు.పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సైన్స్ మ్యూజియం కోసం నిర్మించిన భవనాలలో ప్రస్తుతం ఉన్న ఆధార్ సెంటర్ ను కాళీ చేపించి సైన్స్ మ్యూజియం కి అప్పగించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కడప జిల్లా కమిటీగా తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, రెడ్డి మహేష్, హరినాథ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

### పంచాయితీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ పక్కగా చేయాలి

### కార్తీక వన మహోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



అన్నమయ్య సెప్టెంబర్ 12 (తరణం బ్యూరో) ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి స్వచ్ఛతాహి సేవ అంశంలో భాగంగా... రాష్ట్రంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పంచాయతీలు, గ్రామాలు, పట్టణాలలో విస్తృతంగా అమలు చేసి పారిశుధ్యం నిర్వహణను మెరుగుపరచాలన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలలో భాగంగా... స్వచ్ఛతాహి భాగ్యదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర సురక్ష సివిర్స్ అంశాలలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 2ను మహాత్మునికి నివాళిగా స్వచ్ఛభారత్ దివస్ గా పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 13 నుంచి 17 వరకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు రోజువారి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. సూచించారు. జిల్లావ్యాప్తంగా పరిశు భ్రత లక్ష్య యూనిట్లు (క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్స్)ను గుర్తించాలని సూచించారు. పంచాయితీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ పక్కగా చేయాలి. ఈ కార్యక్రమాలలో ప్రజలను కూడా విరివిగా భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పెంపులో భాగంగా కార్తీక వనమహోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణ అంశంలో సాంస్కృతిక పండుగలు నిర్వహించాలన్నారు. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణను తప్పనిసరిగా చేయాలని, ఇందుకు ప్రజల్లో కూడా అవగాహన కలిగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్ డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్, మున్సిపల్, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వై.వి.యూ లో పోలీస్ ఔట్ పోస్ట్ ను పునఃప్రారంభించాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు వినతిపత్రం అందిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్



కడప సెప్టెంబర్ 12 (తరణం విలేఖరి) యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ లో పోలీస్ ఔట్ పోస్టును ప్రారంభించాలని కోరుతూ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుకు గురువారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది యొక్క భద్రత దృశ్య యోగి వేమన విశ్వవిద్యాలయంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఉండటం శాంతిభద్రతలకు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య, నేర సంఘటనలు దృశ్య వైవియూ క్యాంపస్ లో ప్రత్యేక పోలీసు ఉనికిని కలిగి ఉండటం మరియు అత్యవసర పరిస్థితులు, సంఘటనలకు సత్వర పరిష్కారం దక్కుతుందని అన్నారు. పోలీసు ఔట్ పోస్ట్ ని పునఃప్రారంభించడం వల్ల యూనివర్సిటీ యొక్క శ్రేయస్సు మరియు భద్రతలో విలువైన పెట్టుబడిగా ఉంటుందని విద్యార్థుల పక్షాన కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైవియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహ, అమృత్, ఫరీద్, అరవింద్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర రాజకీయ జీవితానికి తెర పడింది

### సిపిఎం నాయకుడు శ్రీనివాసరెడ్డి




కమలాపురం , సెప్టెంబర్ 13( తరణం విలేఖరి) సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో సంతాపం తెలియజేశారు వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ భయాందోళనలను నిర్భయంగా ఎదుర్కొన్న విప్లవ విద్యార్థి నుంచి దేశమంతటా గౌరవించే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడి వరకు కామ్రేడ్ ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన అధ్యాయాలలో ఒకటి అన్నారు. కామ్రేడ్ ఆర్గనైజర్, సోషలిస్ట్, పొలిటీషియన్. తనకు అప్పగించిన బహుముఖ బాధ్యతలన్నింటినీ అద్భుతంగా నిర్వహించారు.రైతులు మరియు ప్రాథమిక ప్రజల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాళ్ళను దీటుగా ఎదుర్కొన్నాడు.అనేక దశలలో, అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు అని తెలిపారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. వ్యక్తిగతంగా ఇది చాలా బాధాకరమైన సందర్భం.

# రాయచోటిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి.

### -విజయవాడలో రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డిని కలిసిన సిపిఐ(ఎంల్) న్యూడెమోక్రసి ఉమ్మడిజిల్లా బాధ్యుడు అంకన్న.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -12-(తరణం విలేఖరి)-నూతనంగా ఏర్పడిన అన్నమయ్యజిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ(ఎంల్)న్యూడెమోక్రసీ జిల్లా బాధ్యుడు ఎం.అంకన్న తెలిపారు. గురువారం విజయవాడలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత దానిని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఏర్పడిందని, ఇక్కడ పారిశ్రామిక అభివృద్ధికి కావాల్సిన భూమి ఉందని, వాటి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, గల్ఫ్ దేశాలకు వలసలు వెళుతున్నారని అన్నారు. రాయచోటి ప్రాంతంలో కావాల్సినంత భూమి పారిశ్రామిఖ అభివృద్ధికి ఉందని అందుకు తగ్గట్లుగా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయాలని అన్నారు.రాయచోటి ప్రాంతం బెంగళూరుకు,చెన్నైకి దగ్గరలో ఉందని, కాబట్టి పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రాంతం అన్నారు. అదే విధంగా కడప బెంగుళూరు రైల్వేలైన్ ను పూర్తిచేస్తే ఎంతో అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.కాబట్టి మంత్రిగా రాంప్రసాద్ రెడ్డి రావడం రాయచోటికి కలిసి వచ్చిందని కాబట్టి మీరు వెంటనే అందుకోసం మీరు కృషి చేయాలని కోరారు.

# జగన్ ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలి.

### బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు.



మదనపల్లి సెప్టెంబర్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జగన్ ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలని బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు పిలుపు నిచ్చారు.తంబళ్లపల్లె నియోజకవర్గం కాలవపల్లి పంచాయతీలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ విపత్తుల సైతం ఎదుర్కొని విజయవాడ వరదల్లో బాధితులను ఆదుకొని ఆపద్బాంధవుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జగన్ ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలతో ఢీ కొట్టించిన నిందితులకు బాసటగా నిలవడం సిగ్గుచేటన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ వర్గ విభేదాలు వీడి ఐక్యతతో పనిచేసి జగన్ విష ప్రచారాలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మస్తాన్, మౌలా సాబ్, చాన్ బాషా, నాయకులు రవి నాయుడు, కాలా మహేష్, మధు, మౌలా, శామీర్, ఫక్రుద్దీన్, ఆదర్శ్, సలీం, ముబారక్, బావాజీ, కృష్ణమూర్తి, కాధరభాష, బాబు, మదార్ వలి, శివారెడ్డి లు పాల్గొన్నారు

# మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి కడప పర్యటన

కడప సెప్టంబర్ 12 (తరణం బ్యూరో) మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి 13 వ తేదిన కర్నూల్ నుండి రోడ్డు మార్గమున కడపకి చేరుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 9.00 గం. లకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు తదుపరి ఎన్ సి డబ్ల్యూ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమం కడప సబ్ జైలు ( ఉమెన్ ప్రైసనర్స్ ) నందు నిర్వహించబడుతున్నది, కావున 10.30 సమయమునకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బయలుదేరి 11.00 గం. నుండి 1.00గం. లకు కడప సబ్ జైలుకి చేరుకొని, అక్కడ ఉన్న మహిళా ఖైదీలతో మాట్లాడి సబ్ జైలు నందు హెల్త్ క్యాంప్స్ , మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరు అవుతారు. తర్వాత సబ్ జైలును తనిఖీ నిర్వహించి తిరిగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కి చేరుకుంటారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సాయంత్రము 4:30 నుండి 6 గంటల వరకు కడప జిల్లాకు సంబంధించిన స్థానిక బాధిత మహిళల ఫిర్యాదులు కొరకు గ్రీవెన్సు కార్యక్రమానికి నిర్వహిస్తారు. కావున బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, గృహహింస, అపహరణ, వెట్టి చాకిరీ వంటి నేరాలకు బాలికలు మహిళలు బాధిత మహిళల ఫిర్యాదులు స్వీకరించుటకు సాయంత్రము 4:30 నుండి 6 గంటల వరకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వైయస్సార్ జిల్లా కడప నందు మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని వైయస్సార్ జిల్లా బాధిత మహిళలు ఉపయోగించుకోవాలని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారి డి. శ్రీలక్ష్మి తెలియజేసారు

# దాడి చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి



రాజంపేట.సెప్టెంబర్. 12 (తరణం ప్రతినిధి) గణేష్ నిమజ్జనం సందర్భంగా వైసీపీకి చెందిన అగ్రవర్ణాల వారు తమపై దాడి చేసి హుందాగా తిరుగుతున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలని పులపుతూరుకు చెందిన దళితులు అన్నారు. సోమవారం పులపత్తూరు దళితవాడ ప్రజలు గణేష్ నిమజ్జనం సందర్భంగా వైసిపి కి చెందిన అగ్రవర్ణాల ఇంటి ముందు డీజే తో పాటు బాణాసంచా పేల్చారని వైసిపి వారు దళితులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. అయితే దాడికి పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పులపుత్తూరు గ్రామస్తులు గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాము 2014 నుంచి టీడీపీలో క్రియాశీలకంగా ఉంటూ పనిచేస్తున్నామని, తమను వైసీపీ కార్యకర్తలుగా దుష్ప్రచారం చేయడం తగదని తెలిపారు. దాడిలో గాయపడిన కుంభగిరి వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డు చూపించి మాట్లాడుతూ అగ్రవర్ణాలకు చెందిన వైసిపి నేతల నుంచి తమకు ప్రాణహాని ఉందని, పోలీసులు బాధ్యులపై చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబంతో కలిసి మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు. అనంతరం తమకు న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పులపుతూరు దళితవాడ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ లక్ష్యం కోసం.. చిత్తశుద్ధితో పనిచేయాలి

### -జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప, సెప్టెంబర్ 12( తరణం బ్యూరో) : స్వచ్ఛ భారత్ లక్ష్యం కోసం.. చిత్తశుద్ధితో పనిచేసి.. వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుంచి.. అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా.. నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలపై ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హాజరయ్యారు.సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ చర్యలను ప్రతిఒక్కరు తప్పక పాటించాలని కోరారు. నగర ప్రజలు ప్రతి ఒక్కరూ.. పరిశుధ్యంపై అవగాహన పెంచుకుని.. మన ఇంటి లాగే.. మన పరిసరాలు, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు.రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ ల విధులను గౌరవిస్తూ.. అక్టోబర్ రెండో తేదీన వారికి అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. రెండు వేర్వేరు చెత్త సేకరణ బుట్టల ద్వారా ప్రతి ఇంటినుండి తడి చెత్త, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుండి సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నగరాన్ని మరింత స్వచ్ఛంగా తీర్చి దిద్ది రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, డీఈవో అనువాద, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, సోషల్ వేల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఎల్డిఎం జనార్దనం, కేసిఆర్ అదనపు కమిషనర్ రాకేష్, డిఎల్పీవోలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు



సిద్ధవటం సెప్టెంబర్11(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాకరాపేటలో టిడిపి నాయకులు కాదే చెంచయ్య నాయుడు నివాస గృహంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాదే చెంచయ్య నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య,కార్యదర్శి నాగ ముని రెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు మల్లు వెంకటసుబ్బారెడ్డి అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి జ్యోతి బీసీ నేత బ్రహ్మయ్య గంగా నంద రెడ్డి పార్ల శ్రీనివాసులు ఏ ఓబులేసు డి శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక కక్ష సాధింపు ధోరణిలో ప్రజా దర్బార్ భవనాన్ని జెసిబి యంత్రాలతో ప్రజాధనం వృధా అయ్యేవిధంగా కూల్చి వేసిన ఘనత వైకాపాకే దక్కుతుందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి అభివృద్ధి పై దూసుకెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కక్ష సాధింపు ధోరణి మా ప్రభుత్వంలో లేదని వైకాపా ప్రభుత్వంలో అధికారం ఉంది కదా అని మా పార్టీ కార్యకర్తలపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారని తెలియజేశారు మా వంద రోజుల పరిపాలనలో వైకాపా నాయకులపై ఎటువంటి కేసులు కూడా పెట్టలేదని తెలియజేశారు రాబోయే రోజుల్లో కూటమి పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు

# ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు

కడప, సెప్టెంబర్ 12 (తరణం ప్రతినిధి )2024 సెప్టెంబర్ 12 తేదీన కడప నగరం నాగరాజు పేట నందు గల ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ఉమెన్స్ కాలేజీ నందు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రటరీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరము, ఎవరైనా, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, ఏదైనా విద్యా సంస్థలో లేదా వెలుపల ర్యాగింగ్‌కు పాల్పడినా లేదా ప్రోత్సహించినా లేదా ప్రచారం చేసినా నేరారోపణపై రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా, మహిళా హక్కులు మరియు మహిళల భద్రత, గుడ్ టచ్, బాడ్ టచ్, భారత రాజ్యాంగం, విద్య హక్కు, వన్ స్టాప్ సెంటర్, దిశా సెంటర్, డీవీసీ సెంటర్, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సెక్షన్ 85, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, ఉచిత న్యాయ సహాయము, ఏమైనా సమస్యలు ఉంటే కడప జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్ శాంత, అసిస్టెంట్ లీగలై ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సలీం భాష, లెక్చరర్లు, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.




# నషా ముక్తి భారత్ మనందరి బాధ్యత

### - స్వచ్ఛంద సేవా సంస్థలు
### -విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాలపై, ర్యాలీ, అవగాహన సదస్సు




కడప, సెప్టెంబరు 12( తరణం విలేకరి)కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విశ్వనాథ్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం వల్ల యువత తప్పుదారులు పడుతున్నారని, మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువును నిర్లక్ష్యం చేస్తూ విద్యను కోల్పోతూన్నారని అన్నారు. విద్యార్థులు, యువకులు ఈటువంటి డ్రగ్స్, మత్తు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఆనరోగ్యపరమైన సమస్యలకు గురి అవుతునారని అన్నారు . మరో అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ నూరి పారి మాట్లాడుతూ ముఖ్యంగా చదువుకుంటున్న యువత మాదకద్రవ్యాల గురించి అవగాహన పొంది తమ చుట్టూ ఉన్న ప్రజలకి అవగాహన కల్పించే విధంగా ముందుకెళ్లాలని అలా ప్రతి ఒక్కరూ దాన్ని బాధ్యతగా తీసుకున్నట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన సైక్యారిటిష్ డాక్టర్ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ యువత ఈ దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళు అలాంటి యువత సరైన అవగాహన లేక మాదక ద్రవ్యాలకు లోనవుతున్నారని ఈ మధ్యకాలంలో యువత మాటక ద్రవ్యాలకి ఆకర్షణ అవుతున్నారని కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జీవనాన్ని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ డ్రగ్స్ పైన మొదటిగా యువత అవగాహన పొందితే వాళ్లు వారి చుట్టూ ఉన్న పదిమందిని మార్చగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్, యూనివర్సిటీ సిబ్బంది, సంస్థ సభ్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లైన ఆయేషా, సిరి చందన ప్రవళిక, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

### -ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం.ఓబులేసు యాదవ్.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-12-(తరణం విలేఖరి)-రాష్ట్రంలో బి సి,యస్సి,ఎస్టి లు అర్హులందరికీ సబ్సిడీ రుణాలను రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం.ఓబులేసు యాదవ్ కోరారు కడపపట్టణంలోని కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకదారుల సమాఖ్య రాష్ట్రకమిటీ సమావేశం చెన్నారెడ్డి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఏ ఒక్కరికి కూడా రుణాలు మంజూరుచేసిన దాఖలాలు లేవన్నారు. గొర్రెల కాపరి దినదిన గండాలతో జీవనం సాగిస్తున్నాడని గుర్తుచేశారు. వర్షాభావం కారణంగా మేత దొరకక, అనేక రకాల జబ్బులతో, కుక్కల దాడి కారణంగా మరణించడం జరుగుతున్నప్పటికి ప్రభుత్వాలు నష్టపరిహారం అందించడంలో ఘోరంగా విఫలం చెందయాన్నారు. ప్రస్తుతం రాష్ట్రములో ఉన్న కూటమి ప్రభుత్వం అయినా సకాలంలో సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, గొర్రెల కాపరుల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుర్రి రెడ్డయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తెల్లదార్ల విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు తెల్లదార్ల మల్లికార్జున యాదవ్, అయ్యావారయ్యయాదవ్,శ్రీనివాసులు యాదవ్, అయ్యావారయ్య, త్రివిక్రమ్,వంశీ యాదవ్,ఓబులేసు యాదవ్,నాగ మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలను దర్శించుకున్న యంపి పుట్టా మహేష్ కుమార్

### -సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయం, కూరగాయల వర్తక సంఘ వినాయక మండపాలను సందర్శన ,ప్రత్యేక పూజలు

ఏలూరు: సెప్టెంబరు 12( తరణం ప్రతినిధి)ఏలూరు నగరంలోని పలు వినాయక మండపాలను యంపి పుట్టా మహేష్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక సత్రంపాడు లక్ష్మీ గణపతి ఆలయానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు ఇవో , ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి స్వామి వారికి యంపి ప్రత్యేక పూజలు చేశారు.తదుపరి ఏలూరు నరహరిశెట్టి సూర్యనారాయణ కూరగాయల వర్తక సంఘం వారు ఏర్పాటుచేసిన వినాయక మండపానికి విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు సంఘం అధ్యక్షుడు బొద్దపు గోవిందు కమిటీ సభ్యులు మేళతాళాలతో, బాణసంచా కాల్చుతూ, భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ మండలంలోని భారీ వినాయక స్వామికి యంపి పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు .



PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.